

'స్వర్ణాంధ్ర 2047' గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'స్వర్ణాంధ్ర 2047' గోడపత్రికను జేసీ శుభం బన్సల్‌తో కలిసి పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. విజన్ డాక్యుమెంట్ పక్కాగా తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఎస్డిసీ లు చంద్రశేఖర్ నాయుడు, రామ్మోహన్, నరసింహులు పాల్గొన్నారు

కార్పొరేట్ల 'కుచ్చుటోపి'

- రూ.13 కోట్ల 'వినోదం' పన్ను ఎగవేత
- వ్యక్తిగతంగా భారీగా వసూళ్లు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఒకటి కాదు రెండు కాదు అక్షరాల 13 కోట్ల రూపాయలు అడ్వర్టైజ్మెంట్ పన్ను కార్పొరేషన్‌కు చెల్లించకుండా కుచ్చు టోపీ పెట్టిన వైనం ఇటీవల వెలుగులోకి వచ్చింది. కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎన్.మౌర్య నగరంలో పలు ప్రాంతాల్లో ప్రైవేట్ హోల్డింగులు, డివైడర్ల మధ్య పెట్టిన వాణిజ్య ఇతర అడ్వర్టైజ్మెంట్ సంబంధించిన పన్నులు కార్పొరేషనుకు జమ కాలేదని గుర్తించారు. 2015 నుంచి 2023 వరకు కార్పొరేషన్‌కు అడ్వర్టైజ్మెంట్ పన్నులు చెల్లించకుండా సుమారు 13 కోట్ల రూపాయలు బకాయి ఉంది. ఇందులో ప్రైవేట్ కేబుల్ ఆపరేటర్లు కూడా కార్పొరేషన్‌కు పన్నులు చెల్లించలేదని సమాచారం. టౌన్ ప్లానింగ్ విభాగంలో ఉండే అధికారులు వారితో కుమ్మక్కయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి.

ఉదాహరణకు తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఓ పెద్ద హోర్డింగ్ ఉంది. వాటి ద్వారా ప్రచారం చేసుకోవాలంటే మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అనుమతి తీసుకోవాలి. కార్పొరేషన్ చట్టం ప్రకారం పన్ను చెల్లించి అనుమతి తీసుకున్న తర్వాత అడ్వర్టైజ్మెంట్ ద్వారా ప్రచారం చేసుకోవాల్సి ఉంటుంది. అయితే కార్పొరేషన్‌లో ఇలా జరగడం లేదు. ఓ ప్రైవేట్ వ్యక్తి తిరుపతి నగరం మొత్తం టెండర్లు తీసుకొని కార్పొరేషన్ లోన్ మాత్రం చెల్లించి అతను మాత్రం పెద్ద మొత్తంలో నగదును వసూలు చేసుకుంటున్నట్లు కమిషనర్ మౌర్య గుర్తించారు. టౌన్‌ప్లానింగ్ అధికారులను హెచ్చరించినా వారినుంచి సానుకూల స్పందన లేకపోవడం గమనార్హం.

తిరుపతి నగరంలో ఓ బట్టల షాపు కాని, నగల షాపు కానీ విస్తతంగా ప్రచారం చేసుకోవాలంటే నగరంలో ఉన్న పెద్ద పెద్ద హోర్డింగ్ బ్యానర్లు వేసుకొని ప్రచారం చేసుకోవచ్చు. తిరుపతికి వచ్చే యాత్రికులు కూడా ఆ ప్రకటన చూసి కొనుగోలు చేయాలని ఆశపడతారు. అయితే ఒక ప్రైవేట్ అడ్వర్టైజ్మెంట్ యాజమాన్యం నగరంలో ఏ ఓపెనింగ్ జరిగిన వారి అడ్వర్టైజ్మెంట్లు ప్రచారం చేసుకోడానికి ఒప్పందాలు చేసుకుంటారు. అయితే కార్పొరేషన్‌కి రావాల్సిన పన్ను మాత్రం నామమాత్రంగా చెల్లించి అధిక మొత్తంలో నొక్కేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నగరంలో ప్రతిరోజు ఏదో ఒక ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతూనే ఉంటుంది. వీఐపీలు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించడానికి వస్తూ ఉంటారు. అడ్వర్టైజ్మెంట్ పన్ను ద్వారా కార్పొరేషన్‌కు ఏడాదికి సుమారు 5 కోట్ల రూపాయలు రావాల్సి ఉండగా కోటి రూపాయలు కూడా రావడం లేదని తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణం చాలా మంది కోర్టుకెళ్లి స్టే తెచ్చుకొని మున్సిపల్ కార్పొరేషన్ పన్నులు చెల్లించడం లేదని సమాచారం. ఇలాంటి కేసులు సుమారు 50కి పైగా ఉన్నట్టు తెలుస్తుంది. కొంతమంది రాజకీయ నాయకులు సైతం ప్రైవేట్ అడ్వర్టైజ్మెంట్ యాజమాన్యానికి వత్తాసు పలకడం వల్ల కార్పొరేషన్‌కు అడ్వర్టైజ్మెంట్ ఆదాయం రావడంలేదని తెలుస్తుంది. కమిషనర్ మౌర్య కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు చర్యలు చేపట్టారు. తిరుపతి నగరంలో ఏ ప్రారంభోత్సవం జరిగిన వాటి సంబంధించిన అడ్వర్టైజ్మెంట్ చేసుకోవాలంటే కార్పొరేషన్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని లేదంటే వారిపై చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.

మోడీ కార్మిక వ్యతిరేకి

'బ్లాక్ డే' నిరసన ర్యాలీ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మోడీ కార్మిక వ్యతిరేకి అని, 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించడం చూస్తుంటే కార్మికులు కనీసం సంఘం పెట్టుకునే హక్కును కూడా కోల్పోతున్నారని, సమ్మె చేసే అవకాశం ఉండదని వక్తలు ఉద్ఘాటించారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా తిరుపతి పాత మున్సిపల్ కార్యాలయం నుంచి నాలుగు కాళ్ల మండపం వరకూ నిరసన ప్రదర్శన జరిగింది. సిఐటియు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శులు కందారపు మురళి, రాధాక్రిష్ణ మాట్లాడుతూ నరేంద్రమోడీ మూడో దఫా అధికారంలోకి వచ్చాక కార్మిక వ్యతిరేక నిర్ణయాలు చేయడంలో దూకుడు పెంచారన్నారు. లేబర్ అధికారులకు ఉన్న హక్కులు కాలరాయబడుతున్నాయన్నారు. సిఐటియు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్రమోడీ కాలరాస్తున్నారన్నారు. ఆటో, హమాలీ, వీధి వర్తక వ్యాపారులు, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టాన్ని ఏర్పాటు చేయాలని పెద్దఎత్తున పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ బ్లాక్‌డే నిరసన ప్రదర్శనలో నాయకులు వేణుగోపాల్, ఎన్‌డి రవి, హేమలత, శ్రీరాములు, బాబు, మహేమద్ర, బాల వెంకటేష్, నరసింహులు, బుజ్జి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి కార్పొరేషన్‌లో.. భారీగా బదిలీల పర్వం

'ఇంజినీరింగ్' ప్రక్షాళన

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగంలో భారీ ఎత్తున ప్రక్షాళనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గత వైసిపి ప్రభుత్వంలో రెండు సంవత్సరాలు పైబడి పనిచేస్తున్న ఏఇ లు, డి ఇ లతోపాటు ఎంఈ, ఎస్ ఈ లనూ బదిలీ చేశారు. వైసీపీ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించిన ప్రతి ఇంజనీరింగ్ అధికారిని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాల మేరకు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముందుగా తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఇగా గా పనిచేస్తున్న మోహన్‌ను నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఇగా బదిలీ చేశారు. ఆ స్థానంలో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న శ్యాంసుందర్‌ను నియమించారు. అలాగే తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న చంద్రశేఖర్‌ను చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నియమించారు. మరో ఇంజనీరింగ్ సూపర్డెంట్‌గా పని చేస్తున్న వెంకటరామిరెడ్డిని మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వైసిపి ప్రభుత్వం వివాదాస్పద అధికారిగా పేరు తెచ్చుకున్న డిఈ విజయ్ కుమార్ రెడ్డిని బదిలీ చేయనున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న కేవిల్ వర్మను బదిలీ చేశారు. ఆయన బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో అడ్మినిస్ట్రేషన్ అధికారిగా వెళ్ళనున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్‌గా పనిచేసిన చిట్టిబాబును బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఆయన అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అడ్మినిస్ట్రేషన్ అధికారిగా బదిలీపై వెళ్ళనున్నారు వీరిద్దరిపై గతంలో వైసిపి పార్టీకి అనుకూలంగా వ్యవహరించాలని టిడిపి తెలుగు యువత రాష్ట్ర నాయకులు రవి నాయుడు నారా లోకేష్‌కు ఫిర్యాదు చేయడంతో వీరిద్దరిని బదిలీ చేసినట్లు తెలుస్తోంది. అలాగే ఇక్కడ డిప్యూటేషన్ మీద సిటీ టౌన్ ప్లానింగ్ అధికారిగా పనిచేసిన బాల సుబ్రహ్మణ్యం ను రాజంపేట మున్సిపాలిటీకి బదిలీ చేసిన విషయం తెలిసిందే. అలాగే అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ రెడ్డి కూడా బదిలీ చేసే అవకాశాలు ఉన్నట్టు ప్రచారం జరుగుతుంది. టౌన్ ప్లానింగ్ లో డీసీపీగా పనిచేస్తున్న శ్రీనివాసరెడ్డిని బదిలీ చేయాలని కూటమినేతలు ఒత్తిడి తెస్తున్నారు. ఏదిఏమైనా తిరుపతి కార్పొరేషన్ లో భారీ ఎత్తున అధికారులు బదిలీ కావడం ఇదే ప్రథమం.

ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ తిరుపతి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ప్రజలందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛ తిరుపతి సాధ్యమవుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలకు సంబంధించిన పోస్టర్లను సోమవారం కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కమిషనర్ మౌర్య మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో 2017 సంవత్సరం లో స్వచ్ఛత హి సేవ ను ప్రారంభించారన్నారు. 2017 నుంచి 2023 వరకు విభిన్న రకాల థీమ్ తో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వ తారీకు వరకు ప్రతి రోజు ఒక్కో థీమ్ తో తిరుపతి నగరం నందు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పర్యాటక శాఖ సహకారంతో ఇందిరామైదానంలో వీధి నాటకాలు, ఇండోర్ స్టేడియంలో శానిటరీ వర్కర్స్ కి ఆరోగ్య పరీక్షలు, పి పి ఇ కిట్లు పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. వేస్ట్ టు ఆర్ట్, వేస్ట్ టు వండర్ పోటీల కార్యక్రమం ఉందని ఉందన్నారు. మొదటి బహుమతి పదివేలు, రెండవ బహుమతి 8వేలు, మూడవ బహుమతి ఐదు వేలు ఇస్తామని అన్నారు. కచ్ఛపి ఆడిటోరియం నందే తయారు చేసి ప్రదర్శించదలిచిన వారు తమ అధికారుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. అలాగే ఉదయం ఆరు గంటలకు వివేకానంద కూడలి నుండి ఎస్వీ యూనివర్సిటీ పరిపాలన భవన్ వరకు మూడు కిలో మీటర్ల పరుగు పందెం నిర్వహిస్తామన్నారు. ఇందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతి ఐదు వేలు, రెండో బహుమతి మూడు వేలు, మూడో బహుమతి రెండు వేల రూపాయల నగదు బహుమతి ఇవ్వనున్నామని అన్నారు. డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ ఉన్నారు.

భూసంబంధిత సమస్యలే అధికం

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

తిరుపతి జిల్లా పరిధిలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌కు భూ సమస్యలే అధికంగా వచ్చాయి. జిల్లా నలుమూలల నుంచి వందలమంది కలెక్టరేట్‌లో క్యూ కట్టారు. ఇప్పటికి రెండు మూడుసార్లు అర్జీలు ఇచ్చినా పరిష్కారం కాలేదని అర్జీదారులు వాపోయారు. ప్రతి ఫిర్యాదునూ సంబంధిత అధికారులకు పంపి సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు.

మా భూమిని కాపాడాలి : ఘంటా నరసింహులు, ఆలిండియా ఎస్సీ, ఎస్టీ బీసీ అసోసియేషన్ అధ్యక్షులు

మా తాతల కాలం నుండి మా అనుభవంలో ఉన్న దాదాపు ఐదు ఎకరాలకు పైబడి ఉన్న వేంత పోరంబోకు భూమిని అగ్రకులాల రెడ్లు దొంగ ప్రతాలను చూపి స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారు. ఈ భూమిపై 200 కుటుంబాలకు చెందిన దళితులం ఆధారపడి ఉన్నాము. అక్రమంగా భూమిని కాజేయాలని చూస్తున్న వారి నుండి రక్షణ కల్పించాలని కోరుతున్నాం.

తప్పుడు నివేదిక పంపారు : రాకేష్, తిక్కవరం గ్రామం, చిల్లకూరు

తెలుగుగంగ కాలువకు సంబందించిన భూమిని ఆక్రమించి దౌర్జన్యంగా సతీష్ రెడ్డి ఫెన్సింగ్ వేశారు. దీంతో స్థానిక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ఇప్పటికి రెండుసార్లు కలెక్టరేట్‌లో అర్జీ ఇచ్చాం. సంబంధిత తహశీల్దార్ ఫెన్సింగ్ తొలగించినట్లు ఉన్నతాధికారులకు తప్పుడు నివేదిక పంపారు. అందుకే మళ్లీ కలెక్టరేట్‌కు వచ్చాం.

గెజిట్ విడుదల చేయాలి : పుత్తూరు గురవయ్య

గ్రామ పంచాయతీ పరిధిలో గల భూ భాగం వివరాలను గెజిట్ రూపంలో వచ్చేలా అదికారులు చర్యలు తీసుకోవాలి. ఇందుకు సంబందించి కొన్నేళ్ళుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నాం. అత్తూరు పంచాయతీ మొలగమూడి గ్రామం సర్వే నెంబర్ 60-10 లోని 21 సెంట్ల భూమిని కొందరు ఆక్రమించాలని చూస్తున్నారు. గ్రాయ కంఠం భూమిని కాపాడాలని కోర్టును ఆశ్రయించి, కోర్టు ఉత్తర్వులతో ఆక్రమణలు తొలగాయి. అయినా ఆక్రమణలు జరగకుండా శాశ్వత పరాష్కారం చూపాలి. ఇందుకు సంబందించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2011లో అప్పటి ప్రభుత్వం 188 జీవోను విడుదల చేసిందన్నారు. ఈ జీవో ద్వారా గ్రామ పంచాయతీలలో ఉన్న భూ భాగాలను గెజిట్ రూపంలో ఇవ్వాల్సి ఉంది.

మా భూమిని కబ్జా చేశారు...

తిరుపతి అర్బన్ మండలం శెట్టిపల్లి, చెన్నయి గుంట గ్రామ లెక్క దాఖలా సర్వే నెంబర్లు 135 /19, 20,21,22 లలో మొత్తం 33 సెంట్లు భూమి మా తండ్రి అయినటువంటి ఎం. సంటయ్య పేరు మీద పట్టా ఉందని, ఆ భూమి మా ఆధీనంలో ఉందని సంటయ్య కుమార్తెలు చెంగమ్మ, చంద్రమ్మ, మంగమ్మ, కమలమ్మ, ఆదిమ్మ సోమవారం గ్రీవెన్స్ లో అర్బన్ మండలం తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. మీడియాతో మాట్లాడుతూ తమ స్థలంలో జెసిబి పెట్టి పనులు చేస్తుండగా రియల్ ఎస్టేట్ వ్యాపారి శేఖర్ బాబు తమ భూమిని కబ్జా చేసి, పనులు చేసుకోకుండా, అడ్డుకొని తమ అనుచరులతో దౌర్జన్యం చేసి, భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భూ కబ్జాదారుల నుండి రక్షించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. అర్బన్ మండల తాసిల్దార్‌ను వివరణ కోరగా రికార్డు కరెక్ట్ గా ఉంటే బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

బిర్లా ఓపస్ పెయింట్ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి - తిరువల

తిరుపతి-రేణిగుంట రోడ్డు పూలవాణిగుంట వద్ద ప్రముఖ పెయింట్ కంపెనీ బిర్లా ఓపస్ షో రూమ్ నూతన బ్రాంచ్‌ను ప్రారంభించారు. సోమవారం సాయంత్రం బిర్లా ఓపస్ కంపెనీ ప్రతినిధులు అనిల్ రెడ్డి, సిద్దార్ధ్ , తిరుపతి టిడిపి నేత వుకా విజయకుమార్, కోడూరు బాలసుబ్రమణ్యం ప్రారంభించారు. నూతనంగా మార్కెట్లోకి ప్రజలకు అందుబాటులో సరసమైన ధరలకు పెయింట్ లు లభిస్తాయని ప్రొప్రైటర్ త్రివేన్ కుమార్ తెలిపారు.

అక్రమ గేట్ వసూలు చేయొద్దు

తిరుపతి టౌన్ : నగరంలో వీధి వ్యాపారుల నుండి అక్రమంగా వసూలు చేస్తున్న వారందరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నందు వీధి వ్యాపారుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పి . మురళి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకష్ణ మాట్లాడుతూ తిరుపతి నగరంలో ఐదు వేలమందికి పైగా వీధి వ్యాపారులు ఉన్నారని వారందర్నీ గుర్తించి వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

సుప్రీం తీర్పు హర్షనీయం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

చైల్డ్ పోర్నోగ్రఫీ చూడటం, డౌన్లోడ్ చేయడం పోక్సో చట్టం ప్రకారం నేరమేనని సుప్రీం కోర్టు తీర్పునివ్వడం హర్షనీయమని ప్రగతి సంస్థ డైరెక్టర్ కే. వీ రమణ అన్నారు. చైల్డ్ పోర్నోగ్రఫీ పై చట్ట సవరణ చేయాలని ఆదేశించడంపై హర్షం వ్యక్తం చేశారు. పిల్లల హక్కులు, వారి అభివద్ధి కోసం పనిచేస్తున్నటువంటి సంస్థలకు, కార్యకర్తలకి సుప్రీంకోర్టు తీర్పు ఊరటనిచ్చిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అమలులోకి తీసుకు రావడం వల్ల బాలికల పైన జరుగుతున్నటువంటి హింస, సామూహిక అత్యాచారాలు, లైంగిక దాడులు అరికట్టవచ్చని పేర్కొన్నారు.

గిన్నిస్‌బుక్‌లోకి సునందకు చోటు

ప్రజాశక్తి – పుత్తూరు టౌన్

క్రొచ్చెట్స్ తయారీలో సునందకు గిన్నిస్‌బుక్‌లో చోటు దక్కింది. విశాఖపట్నంకు చెందిన మహిళా మనోవికాస్ క్రాఫ్ట్స్ అండ్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే క్రొచెట్స్ తయారీలో ఈ అవకాశం లభించింది. సునంద పుత్తూరు పట్టణానికి చెందిన బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత సీనియర్ మేనేజర్ జి.సుబ్రమణ్యం రాజు కుమార్తె. గత ఏడాది నవంబర్ నుంచి ఈ ఏడాది ఆగస్టు వరకూ మొత్తం 450 మంది చిన్నారులు, యువతులు, మహిళలు, వృద్దులతో కలిపి అతి తక్కువ సమయంలో 58,112 క్రోచెట్ స్క్వేర్స్‌ను తయారు చేశారు. నగరంలో వెంకోజీపాలెం చందన మోహన్‌రావు ఫంక్షన్‌హాల్లో వీటిని ప్రదర్శించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లండన్ ప్రతినిధి స్వప్నిల్ డంగారికర్ పరిశీలించి లార్జెస్ట్ డిస్ప్లే ఆఫ్ క్రోంచెట్ స్క్వేర్స్ గా గిన్నిస్ రికార్డును ధవీకరించారు.

ఈఈగా చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ



ఏపీ ఎస్పీడీసీఎల్ తిరుపతి డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా వి. చంద్రశేఖర రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

ఇసుక అక్రమ రావాణాను అడ్డుకోండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఇసుక సామాన్యులకు దక్కకుండా వక్ర మార్గాల్లో తరలించేవారెవరైనా సరే అడ్డుకట్టవేయాలని తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు అన్నారు. సోమవారం ఆయన టూ టౌన్ సీఐ వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.

'ముక్కంటి'..నీ పరిస్థితేంటి..?

- నెయ్యి నాణ్యత నామమాత్రం
- పరిశీలించకనే గోదాముల్లోకి..
- ఎంఎల్ఎ స్థాయిలోనే విమర్శలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తిరుమల శ్రీవారి ప్రసాదాలు కల్తీ నెయ్యితో తయారు చేశారనే నివేదిక బయటకు రావడంతో రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల ప్రసాదాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రసాదాల నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. రెండు కంపెనీలకు చెందిన నెయ్యిని కాంట్రాక్టర్ ఎంతోకాలంగా సరఫరా చేస్తున్నారు. అయితే లడ్డు తయారీ కేంద్రానికి వెళ్లినా, తిన్నా నెయ్యి వాసన మాత్రం రావడం లేదన్న అపవాదు గత కొన్నేళ్లుగా ఉంది. దీనిపై భక్తులు ఎప్పటి నుంచో పెదవి విరుస్తున్నారు. అటు నాయకులు, ఇటు అధికారులు ఏమాత్రం పట్టించుకోని పరిస్థితి. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన వెంటనే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తల్లి బందమ్మ, ఆయన సతీమణి రిషిత ఆలయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. సరుకులు, అన్నదానం, ప్రసాదాల తయారీ పై అసంతప్తి వ్యక్తం చేశారు. నాణ్యత ప్రమాణాలు ఏవీ లేవని ఖరా ఖండిగా చెప్పారు. వెంటనే నాణ్యతలో మార్పులు తెస్తామని ప్రకటించారు. అయితే ఇప్పటివరకు అమలు కాని పరిస్థితి నెలకొంది.

నెలకు 8 టన్నుల నెయ్యి వాడకం

శ్రీకాళహస్తీశ్వరాలయంలో తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదాల తయారీకి నెలకు ఎనిమిది టన్నుల నెయ్యిని వాడుతున్నట్లుగా అధికార వర్గాలు చెబుతున్నాయి. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా నెయ్యి వాడకం మరింత ఎక్కువగా ఉంటుంది. ఎప్పటినుంచో సరఫరా చేస్తున్న కాంట్రాక్టరే ఇప్పటికీ కొనసాగుతున్నారు. అయితే నెయ్యి నాణ్యత పై ఆలయ అధికారుల నుంచి పారదర్శకమైన ప్రకటన ఏనాడు రాని పరిస్థితి. ఆలయానికి సరుకులు వచ్చిన సందర్భంగా వాటిని పరిశీలించాల్సిన బందం ఆలయంలో లేదు. పరీక్ష కేంద్రాలు అసలే లేవు. బియ్యం, ఉప్పు, పప్పులు, శనగపిండి, చక్కెర, నెయ్యి, కొబ్బరికాయలు ఏవైనా వాటిని పరిశీలించిన తర్వాతే గోదాముకు చేర్చాలి.

అయితే అటువంటి తతంగం ఏదీ లేదు. విజిలెన్స్ విభాగం కూడా లేదు. కాంట్రాక్టర్ ఎటువంటి వస్తువు సరఫరా చేస్తున్నా అడిగే నాథుడు కూడా లేడు. ఆలయానికి వచ్చిన సరుకులు ఏవీ తిరిగి వెళ్లిన సందర్భాలు లేవు. అంటే కాంట్రాక్టర్లు ఏది సరఫరా చేసినా అధికారులు, సిబ్బంది అన్నింటికీ తలూపి బిల్లులను మంజూరు చేస్తున్నారు. గిరిజన సహకార సంస్థల పేర్లతో (బినామీ పేరుతో) సరఫరా చేస్తున్నట్లు సమాచారం. గత పాలకులు, అధికారులు ప్రశ్నించిన పాపాన పోలేదు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి. తిరుమలకు సరఫరా అయ్యే నెయ్యిలో అవు, పంది, చేపల అవశేషాలు ఉన్నట్లు పరీక్షల్లో వెలడైందని చెబుతున్న నేపథ్యంలో శ్రీకాళహస్తి దేవస్థానానికి సరఫరా అయ్యే నెయ్యిలో ఎటువంటి అవశేషాలున్నాయో బయట పడాలంటే నిష్పాక్షిక విచారణ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా నాయకులు, అధికారులు వ్యవహరించాలి. మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు సైతం ముక్కంటి ప్రసాదాల్లో నెయ్యి నాణ్యతపై అనుమానం వ్యక్తం చేశారు. విచారణ చేపట్టాలని డిమాండ్‌చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కేవలం కమిషన్లకు కక్కుర్తి పడి నాణ్యతలేని ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేయకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

ముక్కంటి నెయ్యిపైనా విచారణ జరపాలి : ఎస్సీవీ

దేవుడు సొమ్ము ఎవరు తిన్నా వినాశనం తప్పదనీ, అందుకే మాజీ ముఖ్యమంత్రి జగన్ కు ఈ గతి పట్టిందంటూ శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు ఘాటు విమర్శలు చేశారు. ఎస్సీవీ తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ముక్కంటి ప్రసాదాల్లోనూ కల్తీ నెయ్యి వినియోగిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఉన్నత స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కల్తీ గుట్టు విప్పేలా అన్ని ఆలయాలకు అనుబంధంగా పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు.

నకిలీ కంపెనీ ద్వారా సరఫరా : బొజ్జల సుధీర్‌రెడ్డి

తిరుమల తరహాలోనే శ్రీకాళహస్తి ముక్కంటి ప్రసాదాల తయారీలోనూ కల్తీ నెయ్యి వాడారన్న అనుమానం ఉంది. ఆలయ పరిపాలన భవనంలో మాట్లాడుతూ గత పాలకులు నకిలీ వైష్ణవి డెయిరీ నుంచి ముక్కంటి ఆలయానికి నెయ్యి సరఫరా అవుతుందన్నారు. తాను ఎంఎల్ఎ అయిన తరువాత అసలైన వైష్ణవి డెయిరీ నుంచి నెయ్యి దిగుమతి చేసుకున్నట్లు చెప్పారు. ఇకపై ముక్కంటి ఆలయానికి వచ్చే నెయ్యి, ఫలసరుకుల నాణ్యతపై విజిలెన్స్ కమిటీతో తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు.

చెకుముకి పోస్టర్ ఆవిష్కరణ

చెకుముకి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : స్థానిక టవర్ క్లాక్ సెంటర్ వద్ద జెవివి సభ్యులు చెకుముకి సైన్స్ పరీక్షల పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెవివి ఉపాధ్యక్షులు చెంచు నారాయణ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ పాఠశాల, అక్టోబర్ 1న మండల , అక్టోబర్ 27వ తేదీ జిల్లా, నవంబర్ 9, 10వ తేదీలలో రాష్ట్ర స్థాయిలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం సహకరించి విద్యార్థులకు సైన్స్ పరీక్ష నిర్వహించి వారిలో సైన్స్ పట్ల అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేసేందుకు సిద్ధం అయ్యేందుకు విద్యార్థులకు సైన్స్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి వైస్ ప్రెసిడెంట్ చెంచు నారాయణ, పురుషోత్తమరావు, ప్రభాకర్, పవన్ కుమార్, సుబ్బారావు, ఆనంద్, సుమన్ రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుండి 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: రైతులకు రానున్న రబీ సీజన్ (2024-25)కు సంబంధించి రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపేందుకు ఈ నెల 24వ తేదీ నుండి 'పొలం పిలుస్తోంది' అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారిణి భారతి పేర్కొన్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ నుండి డిసెంబర్ 31 తేదీ వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ, సెరికల్చర్, తదితర శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. నేడు మంగళవారం పుత్తేరిలో ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులు, మండల టిడిపి నాయకులు, మండల అధికారులు, రైతులు పాల్గొనాలని పేర్కొన్నారు.

ఘనంగా ఆరికట్ల మస్తాన్ జన్మదిన వేడుకలు

మస్తాన్ నాయుడుకి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని నిమ్మ మార్కెట్‌లో టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు ఆరికట్ల మస్తాన్ నాయుడు పుట్టిన రోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. పార్టీ గెలుపునకు కృషి చేసిన వారికి పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన భవిష్యత్‌లో మరెన్నో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. పలువురు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బిల్లు చెంచు రామయ్య, అబ్దుల్ రహీం, వాటం బేడు శివ కుమార్ పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు, యాజమాన్యం తుపాను బాధితులకు 53 వేల రూపాయలు విరాళంగా అందించింది. గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ నివాసంలో శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పట్టణంలో సేకరించిన 53 వేల రూపాయల విరాళాన్ని పాఠశాల యాజమాన్యం చెక్కు ద్వారా ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద బాధితులను పాఠశాల ఆదుకోవడం అభినందనీయమన్నారు. దాతలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థల యాజమాన్యాలు స్పందించి సుమారు 70 లక్షల రూపాయలు సీఎం సహాయ నిధికి విరాళం అందించారన్నారు. విద్యార్థి దశ నుండే ఆపదలో ఉన్న వారిని ఆదుకునే గుణం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శివకుమార్ రెడ్డి , శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆట వస్తువులు వితరణ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాలపేట మండలం ఎస్‌విపురం ఎంపీయుపి పాఠశాలకు స్థానికులు తులసి రామ్, అతని తల్లి గోవిందమ్మ. 20 వేల రూపాయల విలువచేసే ఆట వస్తువులను పాఠశాల హెచ్ఎం ప్రకాశం ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులకు అందించారు. ఈ సమావేశంలో.ఉపాధ్యాయులు ఏ పీ రంగయ్య, నరసింహారెడ్డి, సుదర్శన్ రాజు , గ్రామస్తులు వెంకమరాజు, చిరంజీవి, రాజు. టీవీ రాజు పాల్గొన్నారు.

రేపటి నుండి అండర్ 14 బాలబాలికల క్రీడా పోటీలు

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆంధ్రప్రదేశ్ 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తిరుపతి నియోజకవర్గస్థాయి అండర్ 14, 17 బాల,బాలికల క్రీడా పోటీలు సెప్టెంబర్ 25 నుంచి 30 వరకు నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ స్థాయి సెక్రటరీ ఎస్. నజీమ, మండల స్థాయి కోఆర్డినేటర్ జి శోభన్ బాబు వెల్లడించారు. 25 వ తేదీన అథ్లెటిక్స్ తుమ్మలగుంట గ్రౌండ్, 27 వ తేదీన కబడ్డీ, ఖోఖో, జెడ్పిహెచ్ఎస్, ఎంఆర్ పల్లి ,28వ తేదీన వాలీబాల్, యోగా, చెస్ జడ్పీహెచ్ఎస్ ఎంఆర్ పల్లి, 30వ తేదీన బ్యాడ్మింటన్, పియుబిసి బ్యాడ్మింటన్ అకాడమీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో పాల్గొనుచున్న క్రీడాకారులు అండర్ 14 వాళ్లు 1-1- 2011 తర్వాత, అండర్ 17 వాళ్లు 1-1- 2008 తరువాత పుట్టిన వారై ఉండాలని, తప్పక ఎస్జిఎఫ్ యాప్ లో రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. క్రీడాకారులందరూ గ్రౌండ్‌లో ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయాలని కోరారు.

దిష్టిబొమ్మల దహనం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: కాకినాడ రూరల్ ఎమ్మెల్యే నానాజీ, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజుల దిష్టిబొమ్మలను దళిత సంఘాల నాయకులు దహనం చేశారు. స్థానిక అంబేద్కర్ భవనం ఎదుట సోమవారం రాత్రి నిర్వహించిన ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ దళితుడైన డాక్టర్ ఉమామహేశ్వరరావు ను బూతులు తిడుతూ దాడి చేయడం బాధాకరమన్నారు. ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉంటూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీని చించివేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇలాంటి వారిని ఎమ్మెల్యే పదవి నుంచి తొలగించాలని, వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పరమశివన్, ప్రసాద్ రావు, ధన శేఖర్, మురళి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వియు దూరవిద్యా పరీక్షలు నిర్వహించండి

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం దూరవిద్య పరీక్షలను వెంటనే నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ కోరారు. సోమవారం ఎస్వీయూ ఇన్‌ఛార్జి విసి ఆచార్య అప్పారావుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నారాయణ గౌడ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎస్వీయూకు మంచి గుర్తింపు ఉందని, వర్సిటీ దూరవిద్య కేంద్రం ద్వారా ప్రతి సంవత్సరం వేలాది మంది విద్యార్థులు పరీక్షలు రాసి ఉత్తీర్ణులై వివిధ విభాగాలలో ప్రమోషన్లు పొందుతున్నారన్నారు. గడిచిన రెండు, మూడు సంవత్సరాలకు సంబంధించిన పరీక్షలను నిర్వహించకపోవడం వల్ల అధిక సంఖ్యలో విద్యార్థులు నష్టపోయారని వాపోయారు. గతంలో దూరవిద్య కేంద్రం ఉన్నతాధికారులు కొందరు చేసిన తప్పులకు ఎంతోమంది విద్యార్థులు అకాడమిక్ ఇయర్‌ను కోల్పోయి ప్రమోషన్లను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పరీక్షా ఫీజులను చెల్లించిన విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్, వర్సిటీ ప్రతిష్టను కాపాడాలని కోరారు.

మట్టి తోలుకోడానికి అనుమతించాలి

తహశీల్దారు కార్యాలయం ఎదుట రైతుల ఆందోళన

ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

ప్రజాశక్తి -కోట : పంట పొలాలకు పెన్నక్క చెరువులోని వండ్రు మట్టిని తోలుకునేందుకు అవకాశం కల్పించాలని స్థానిక తహశీల్దారు, పోలీసులను నెల్లూరు పల్లి కొత్తపాలెం రైతులు ఆందోళన చేపట్టారు. సోమవారం కోట మండలంలోని నెల్లూరు పల్లి కొత్తపాలెం రైతులు స్థానిక పోలీస్ స్టేషన్, తహశీల్దారు కార్యాలయం వద్ద వండ్రు మట్టిని తోలుకోవడానికి ఎలాంటి ఆటంకాలు కలిగించవద్దని కోరుతూ ఆందోళన చేపట్టారు. నెల్లూరు పల్లి కొత్తపాలెం గ్రామానికి చెందిన రైతు సోమవారం నేదురుమల్లి హరిప్రసాద్ రెడ్డి పెన్నక్క చెరువులో నుండి పంట పొలాలకు వండ్రు మట్టిని తోలుతున్న నేపథ్యంలో పోలీసులు అడ్డుకొని ఆ ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అధికారపార్టీకి చెందినవారు అదే చోటు నుండి నిరంతరం ట్రిప్పర్లతో సాయంతో బయట ప్రాంతాల్లోని ఇసుక బట్టీల వ్యాపారులకు తరలిస్తున్నారని వాపోయారు. అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, స్థానిక రైతులు మట్టిని తరలిస్తే మాత్రం పోలీసులు అడ్డుకుంటున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోట ఎస్ఐ పవన్ కుమార్ అందుబాటులో లేకపోవడంతో పోలీస్ స్టేషన్ నుండి వెనుతిరిగారు. అనంతరం కోట తహశీల్దారు కె జయ జయ రావును రైతులు కలిసి విషయం వివరించారు. తమ పంట పొలాలకు వండ్రు మట్టిని తోలుకునేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు నేదురుమల్లి హరిచంద్ర రెడ్డి, పెన్నక్క చెరువు ఆయకట్టు మాజీ ప్రసిడెంట్ శానంపూడి గోపాల్ రెడ్డి, పెన్నక్క చెరువు ఆయకట్టు మాజీ అధ్యక్షులు నేదురుమల్లి హరి ప్రసాద్ రెడ్డి,గాలి శ్రీనివాసులు రెడ్డి, పెనుగులూరు హర్షవర్ధన్ రెడ్డి, నెల్లూరు పల్లి కొత్తపాలెం రైతులు పాల్గొన్నారు.

సీడీసీఎంఎస్ మాజీ ఛైర్మన్‌కు బెయిల్

ప్రజాశక్తి- చిన్నగొట్టిగల్లు: పుంగనూరు కేసులో సీడీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ సామకోటి సహదేవరెడ్డి బెయిల్ మంజూరు అయినట్టు తెలిపారు. సీడీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, వైసిపీ రాష్ట్ర నాయకులు సామకోటి సహదేవరెడ్డి ముందస్తు బెయిల్ కోసం మదనపల్లె జిల్లా కోర్టులో బెయిల్ కోసం ప్రయత్నం చేశారు. సోమవారం మదనపల్లె జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరు పర్యటనకు వెళ్లిన రాజంపేట పార్లమెంట్ సభ్యులు పివి మిథున్ రెడ్డి, చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డెప్ప పై దాడి జరిగిన విషయం తెలిసిందే అన్నారు. ఈ దాడిలో పలు వాహనాలతో పాటు, మాజీ ఎంపీ రెడ్డెప్ప ఇంటి పై దాడి కి పాల్పడ్డారు. అయితే తిరిగి ఎంపీ, మాజీ ఎంపీ తో పాటు పలువురు పై కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులో సహదేవరెడ్డిపై కూడా కేసు నమోదయింది.ఈ కేసులో ముందస్తు బెయిల్ ను కోర్టు మంజూరు చేసిందన్నారు.

శ్రీ చెంగాళమ్మ ఆలయ సహాయ కమిషనర్‌గా ప్రసన్న లక్ష్మి

బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రసన్న లక్ష్మి

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణంలో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంకు నూతనంగా నియమితులైన సహాయక కమిషనర్ బండపల్లి ప్రసన్న లక్ష్మి సోమవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ప్రసన్న లక్ష్మి ముందుగా అమ్మణిని దర్శించుకొని అనంతరం సహాయక కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వేదపండితులు ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం సహాయక కమిషనర్ బండపల్లి ప్రసన్న లక్ష్మి ఎమ్మెల్యే విజయ్ శ్రీ క్యాంపు కార్యాలయంకు వెళ్లి మర్యాద పూర్వకంగా నెలవల విజయశ్రీని కలుసుకొని ప్రసాదం అందజేశారు. ఆమెతో పాటు భర్త శ్రీనివాసరావు కూడా ఉన్నారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు ఆకుతోట రమేష్ తో పాటు ఆయన అనుచరులు దాము, సురేష్,బాలాజీ, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు మేడా సాయి, సహాయక కమిషనర్ ను ఆలయం వద్ద కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

డికెటి పట్టాలు అందించండి..

ఎగువ గూళూరు దళితుల నిరసన

నిరసన తెలుపుతున్న విఎస్ఎస్‌పురం దళితులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలం విఎస్ఎస్ పురం భూములకు డికెటి పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఎగువ గూళూరు దళితులు దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై నందయ్య ఆధ్వర్యంలో సోమవారం. కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై నందయ్య మాట్లాడుతూ పుత్తూరు మండలం విఎస్ఎస్ పురం లెక్క దాఖలాలో సర్వే నెంబరు 57 పక్కన గత 20 సంవత్సరాలుగా చెట్టు, పుట్ట కొట్టుకొని భూమి చదును చేసుకొని సాగు చేసుకుంటున్నామని భూ పట్టాల కోసం అనేక సార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. ప్రభుత్వాలు , పాలకులు మారినా దళితులకు సెంటు భూమి కూడా ఇవ్వలేదన్నారు. భూమి పట్టాలు ఇవ్వకపోతే ప్రజా సంఘాలు, దళిత సంఘాలు పోరాటం చేసి సాధించుకుంటామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్‌కి ఎగువ గూళూరు దళితులు వినతి పత్రం అందించారు. స్పందించిన కలెక్టర్ అర్హులందరికీ డికెటి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి శ్రీనివాసులు, కె.లక్ష్మి, టి వెంకటయ్య, టిమంగయ్య, టిచిట్టి బాబు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఖాళీ చేయండి..

దళితులకు పెత్తందారుల హుకుం

వినతిపత్రం అందిస్తున్న బాధితులు

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: గతంలో వైసిపి ప్రభుత్వం తమకు ఇచ్చిన జగనన్న కాలనీల స్థలాలు, 200 కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చిన మేత పోరంబోకు భూములు ఖాళీ చేసి వెళ్లి పోవాలని ఓ పెత్తం దారుడు తమకు హుకుం జారీ చేస్తున్నాడని నిరసిస్తూ బిఎన్ కండ్రిగ మండలంలోని వెస్ట్ వరత్తూరు పంచాయతీ దళితులు సోమవారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ స్టేట్ నాయకులు ఆధ్వర్యంలో తిరుపతి జాయింట్ కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. అనంతరం దళితులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తమ పంచాయతీలో ఇచ్చిన జగనన్న ఇంటి పథకం ద్వారా కొంతమందికి వరవత్తూరు రెవెన్యూ సర్వేనెంబర్ 112లో ఐదు ఎకరాల 92 సెంట్లు ప్రభుత్వ భూమిని, 200 కుటుం బాలకు మేత పోరంబోకు భూమిలో తమకు పట్టా లిచ్చిందన్నారు. అందులో ఇళ్లు కూడా నిర్మించుకు న్నామన్నారు. ఓ పెత్తందారుడు ఈ భూమిపై కన్నేసి ఆ భూమిలో ఓసీలకు శ్మశాన భూమి కావాలని, ఇళ్లను వెంటనే ఖాళీ చేయాలని బెదిరిస్తున్నారని స్పందనలో జెసికి ఫిర్యాదు చేశారు. స్పందించిన జెసి కింద స్థాయి అధికారులకు తెలిపి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు గ్రామ పంచాయతీ దళితులు 200 మంది పైగా ర్యాలీ, ధర్నాలో పాల్గొన్నారు.

స్వచ్ఛతతోనే పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి - క్యాంపస్ : స్వచ్ఛతతోనే ఆరోగ్యంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని మహిళా అధ్యయన విభాగ అధ్యాపకులు డాక్టరు పి నీరజ, డాక్టరు మాధవి తెలిపారు. స్వభావ్ స్వచ్ఛత-సంస్కార్ స్వచ్ఛత' నినాదంతో నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన విభాగం మహిళా అధ్యయన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం తుమ్మలగుంట కెవిఎస్ పార్క్ లో పర్యావరణ పరిశుభ్రత ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యయన విభాగధ్యాపకులు మాట్లాడుతూ స్వచ్ఛ వాయువును అందిస్తూ, వినోదం, విజ్ఞానంతో పాటుగా, వ్యాయామ సాధన, ఆధ్యాత్మిక చింతనలకు ఉపకరిస్తున్న పార్కులను సందర్శకులు పరిశుభ్రంగా తమ వంతు బాధ్యతగా చేపట్టాలని కోరారు. స్వచ్ఛతే మన ఆరోగ్యానికి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందన్నారు. అలానే ప్రాణాంతకమైన ప్లాస్టిక్ వినియోగాన్ని మానుకోవాలని పిలుపునిచ్చారు.

సురక్షిత తాగునీరే లక్ష్యం: ఎమ్మెల్యే

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ

ప్రజాశక్తి- రామచంద్రాపురం: ఇంటింటికి రక్షిత తాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని), చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావులు అన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలోని పాకాల మండలం, రమణయ్య గారి పల్లిలో సోమవారం నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' ప్రజా వేదికలో వారు పాల్గొన్నారు. ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను చిత్తూరు ఎంఎతో కలిసి ఎమ్మెల్యే రిబ్బన్ కత్తిరించి వాటర్ ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా వంద రోజుల తమ ప్రభుత్వ పథకాలు వివరించారు. అందరి ప్రోత్సాహంతో చంద్రగిరి నియోజకవర్గంలో ఎన్నడూ లేని అభివృద్ధి పనులు చేస్తానని తెలిపారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు ఇచ్చిన హామీల మేరకు పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తామన్నారు. గ్రామాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు ఎంపీ నిధుల నుంచి చంద్రగిరి నియోజకవర్గానికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాకాల జెడ్‌పిటిసి నంగా పద్మజా రెడ్డి, బాబు రెడ్డి, నాగరాజు నాయుడు, సురేష్ నాయుడు, కూటమి నాయకులు, మండల ,అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: స్వచ్ఛత హి సేవా లో భాగంగా మండల పారిశుధ్య కార్మికులకు స్థానిక పిహెచ్‌సిలో సోమవారం రక్త పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరిశుభ్రత బాగుంటేనే ఆరోగ్యంగా వుంటారని, పారిశుధ్య కార్మికులు, కుటుంబాలు ఆరోగ్య పరిస్థితులను పరీక్ష చేసుకొని వైద్యుల సలహాలతో ఆరోగ్యాన్ని పాటించాలన్నారు. పని సమయంలో తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమరావు, పంచాయతీ సెక్రెటరీ ఇందిర, ల్యాబ్ టెక్నీషియన్ అనూష, ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రామచంద్రాపురం (చంద్రగిరి): మండలంలోని గ్రామపంచాయతీల పారిశుధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణకే ఆయుష్మాన్ భారత్ వైద్య శిబిరం నిర్వహించామని వైద్యాధికారిణి డాక్టర్ అరుణ అన్నారు. మండల పంచాయతీలలో పని చేస్తున్న 68 మంది పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి పారిశుధ్య కార్మికులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో వైద్యులు డాక్టర్ కవిత, చూష్మ, రవీంద్రనాథ్ ఠాగూర్, జీనత్, పవన్, కీర్తి, స్టాఫ్ నర్సులు బిజెపి నాయకులు గాలి పుష్పలత, వెంకట ముని, సుబ్రహ్మణ్యం యాదవ్, తిలక్ యాదవ్, నరేష్, దొరస్వామి పాల్గొన్నారు.

సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో వైద్యాధికారి డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తహశీల్దారు సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ రవి, టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.

శ్మశాన వాటికను రక్షించండి..

తహశీల్దారుకు గ్రామస్తుల అభ్యర్థన

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): మండలం లోని మల్లయ్య పల్లి గ్రామంలో కాలవ భూము లోని శ్మశాన వాటికను కబ్జా నుండి కాపాడాలని గ్రామానికి చెందిన జి ధనలక్ష్మి గ్రామస్తులు తహశీల్దార్ శివరాం సుబ్బయ్యకు ఫిర్యాదు చేశారు. సోమవారం తహశీల్దారు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గ్రామానికి చెందిన ప్రతాప్ రెడ్డి కాలువ పోరంబోకు స్థలంలో ఉన్న శ్మశానాన్ని వైసీపీ ప్రభుత్వంలో కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టారని గ్రామస్తులు జనసేన నాయకుల తో కలిసి ఫిర్యాదు చేశారు. వెంటనే కబ్జా నుండి కాపాడాలని కోరారు. గ్రామస్తులకు న్యాయం చేయాలని చంద్రగిరి తహశీల్దారు ను కోరారు. న్యాయం చేయకపోతే జనసేన ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు.

దీపావళి నుండి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీ మేరకు దీపావళి నుండి మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించనున్నట్లు గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు . త్వరలో అమ్మకు వందనం సైతం ప్రారంభమ వుతుందని ఆయన పేర్కొన్నారు. గూడూరు మండల పరిధిలోని తిమ్మసముద్రంలో 'ఇది మంచి ప్రభుత్వం'ను సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్‌కుమార్, టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: మానవత్వ విలువలతో సాటి మనిషిగా సాయం అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని సూళ్లూరుపేట ఎంఎల్ఏ డాక్టర్ నెలవల విజయశ్రీ కొనియాడారు. సోమవారం ఆమె దొరవారిసత్రం మండల పరిధిలోని ఏకొల్లు పంచాయతీలో 'ఇది మంచి ప్రభుత్వం'ను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి పరసారత్నంను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మండల పార్టీ కన్వీనర్ వేమసాని శ్రీనివాసులు నాయుడు, మాజీ మండల ప్రసిడెంట్ రామంజి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ ఇట్టిగుంట రత్నయ్య, మాజీ జెడ్పిటిసి శ్రీహరి రెడ్డి, సర్పంచ్ ఆవుల బ్లేస్సి, పార్టీ అబ్జర్వర్ కొండలరావు,వ ండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోను జకరయ్య అధికారులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం (చంద్రగిరి): చంద్రగిరి మండలంలోని ఇందిరమ్మ కాలనీలో 'ఇది మంచి ప్రభుత్వం' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ప్రజా సమస్యలపై వినతుల స్వీకరించారు. ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వి సుబ్రహ్మణ్యం నాయుడు, స్థానిక సర్పంచ్ రూపా దేవి, టిడిపి నాయకులు వి రమేష్ రెడ్డి, శివ కోటిరెడ్డి, సక్కూరి ధనుంజయ రెడ్డి, లంకల లలిత, తహసిల్దార్ ఈ శివరాం సుబ్బయ్య, ఎంపీడీవో బాలాజీ నాయక్, కూటమి నాయకులు, మండల స్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): యర్రావారిపాలెం: శేషాచలం అటవీ పరిధి భాకరాపేట అటవీ ప్రాంతంలో 11 ఎర్రచందనం దుంగలతో పాటు, రెండు కార్లు, రెండు మోటారు సైకిళ్లను, ఒక స్మగ్లరును అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల సూచనలతో ఆర్ఎస్ఐలు విష్ణు వర్ధన్ కుమార్, సురేష్ బాబు ఆదివారం సాయంత్రం భాకరాపేట అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారని, తిరుపతి ఫారెస్ట్ డివిజన్ లోని ఎర్రావారిపాలెం నుంచి ఎల్లమంద, ఉస్తికాయలపెంట అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ చేస్తూ పీలేరు-భాకరాపేట మెయిన్ రోడ్డులో ఎల్లమంద క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా సోమవారం ఉదయం టాస్క్ ఫోర్స్ సిబ్బందిని చూసిన రెండు కార్లు దూరంగా ఆగి పోయి పారిపోయేందుకు యత్నించాయి. కార్లకు పైలట్లుగా వచ్చిన రెండు మోటారు సైకిళ్ల అక్కడే ఆపిన వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని వెంబడించి ఒకరిని పట్టుకుని విచారించగా తమిళనాడు తిరువన్నామలై జిల్లా జమునామత్తూరుకు చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సీహెచ్ రఫీ పేర్కొన్నారు.

'మైనింగ్‌కు అనుమతులివ్వాలి'

ర్యాలీ నిర్వహిస్తున్న మైనింగ్ కార్మికులు, డీలర్లు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : సిలికా, క్వార్ట్జ్ మైనింగ్‌కు ప్రస్తుత ప్రభుత్వం అనుమతులు ఇవ్వకపోవడంతో మైనింగ్ కార్మికులు, ఉద్యోగులు, డీలర్స్ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని వెంటనే అనుమతులివ్వాలని మైనింగ్ డీలర్స్ యూనియన్ సభ్యులు మధు కోరారు. స్థాని క వివేకానంద రోడ్డు నుండి మైనింగ్ కార్మికులు, డీలర్స్ ప్రదర్శనగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. డీలర్స్ సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకు వినతిపత్రం అందజేసి తమ సమస్యలు వివరించారు. యూనియన్ సభ్యులు మధు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మైనింగ్ అనుమతులు నిలిపివేశారని నూతన ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు అవుతున్నా ఇంతవరకు అనుమతులు ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ కార్మికులు, డీలర్లు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి - ఓజిలి: ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో వి రజనీకాంత్, ఈఓపిఆర్డి మోహన్ , ఎపియం నిర్మలమ్మ పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం డిఎంఎంటి వీరరాఘవయ్య ,ఓజిలి మండల ఇన్‌ఛార్జి జైతూన్‌బీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం డిజిటల్ యంటి రాజేష్, ధనుంజేయులు, అజిత, యామిని, చెంచమ్మ, టి గురవయ్య ,బి గురవయ్య, ప్రశాంతి ,శ్రావణి మాధురి, రేవతి, షబ్నా పాల్గొన్నారు.

ఎస్‌వియు డివోఎ డైరెక్టర్‌గా ఆచార్య రమేష్ బాబు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ సంచాలకులుగా ఆచార్య వుకా రమేష్ బాబు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎస్వీయూలోని అడ్మిషన్స్ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్ తో పాటు జాయింట్ డైరెక్టర్ గా ఆచార్య టి.మధు (జియాలజీ), డిప్యూటీ డైరెక్టర్ గా జె. శంకర్ గణేష్ (పెర్ఫార్మింగ్ ఆర్ట్స్) బాధ్యతలు స్వీకరించారు. గతంలో డైరెక్టర్ గా నియమితులైన ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ శ్రీమురళి కాలం పూర్తి కావడంతో వర్సిటీ అధికారులు కొత్తగా డిఓఏ డైరెక్టర్ తోపాటు జాయింట్ డైరెక్టర్,డిప్యూటీ డైరెక్టర్లను నియమించింది.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట వాసవి క్లబ్, వనితా క్లబ్, సూళ్లూరుపేట అధ్వర్యంలో క్లబ్ ఫార్మేషన్ డే సందర్భంగా సోమవారం శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మ వారి గుడి వద్ద భిక్షగాళ్లకు దుప్పట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బండారు శబరీష్ గుప్తా, రీజియన్ ఛైర్మన్ సాయిరాం, జోన్ ఛైర్మన్ సునీత, వాసవీ క్లబ్ అధ్యక్షుడు అభిషేక్, సభ్యులు గుర్రం ప్రసాద్, గురు ప్రసాద్, వనితా క్లబ్ కార్యదర్శి సౌజన్య, ఉపాధ్యక్షులు త్రిపుర, సభ్యులు పాల్గొన్నారు.

ఆటో స్టాండ్ ఏర్పాటు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట మార్కెట్ సెంటరులో సిఐటియు అనుబంధ సంస్థగా తనియాలి, బూదూరు ఆటోస్టాండు సోమవారం ఏర్పాటు చేశారు. సిఐటియు జెండాని భవన నిర్మాణ కార్మిక తిరుపతి జిల్లా అధ్యక్షులు , ఆటో కార్మిక సంఘాల గౌరవాధ్యక్షులు ఎస్ అల్లెయ్య ఆవిష్కరించారు. సిఐటియు కార్యదర్శి కె.లక్మయ్య మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల కుటుంబ సంక్షేమాన్ని, ప్యాసింజర్ల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సిపిఎం టౌను సెక్రటరీ యస్‌కె రియాజ్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉచిత ప్రయాణ ప్రభావం ఆటోల మీద ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కే. సాంబశివయ్య, కెవిమునెయ్య పాల్గొన్నారు.

పుత్తూరు మున్సిపల్ కమిషనర్‌గా మంజునాథ గౌడ

బాధ్యతలు స్వీకరిస్తున్న కమిషనర్ మంజునాథగౌడ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు మున్సిపల్ కమిషనర్‌గా ఎం మంజునాథ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేస్తున్న కమిషనర్ కేఎల్‌ఎం రెడ్డిని ప్రభుత్వం బదిలీ చేయడంతో కర్నూలు మున్సిపల్ కమిషనర్ కార్యా లయానికి బదిలీ చేసింది. నూతన కమిషనర్ ఎం మంజునాథ్ గౌడ గతంలో ఎన్నికల సమయంలో నగరి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌గా పని పని చేశారు. ఇప్పుడు ప్రభుత్వం ఆదేశంతో పుత్తూరు మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుత్తూరు మున్సిపల్ పరిధిలో ఉన్న పట్టణ ప్రజలు అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో డిఈలు, ఏఈలు, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది కలిసి. ఆహ్వానం పలికి ఘనంగా సన్మానం చేశారు.

ఎల్లవేళలా అందుబాటులో పోలీసులు: ఎస్‌పి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : ప్రజా సమస్యల పరిష్కరించడంలో పోలీసులు ఎల్లప్పుడూ వారికి అందుబాటులో ఉంటారని ఎస్పీ సుబ్బారాయుడు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు.

CERTIFICATE MISSING

I, BHEEMA GANESH S/o. BHEEMA VENKATAMUNI, Hindu, aged about 32 years residing at D.NO.1/4, Kayam Peta, Brahmana Pattu, Vadamalapeta Mandal, Chittoor District, A.P., do hereby solemnly affirm and state as follows: I, submit that I, lost my SSC MARKS LIST which was issued from ZP HIGH SCHOOL, TIRUPATI bearing Roil No. and passed in the year of MARCH 2008 and I Lost my INTERMEDIATE MARKS MEMO which was issued by MASTER'S JR COLLEGE, BHAVANI NAGAR, TIRUPATI bearing ROLL NO.1009214329 and passed in the year of MARCH 2010 was lost by me while I was travelling from Kayam peta to Vadamalapeta by my motor cycle and in spite of my best efforts I could not trace the same if it is traced in near future I will submit the same before the concerned authorities.

IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE, (JUNOR DIVISION) CUM, JFCM PUTTUR
I.A.No.3115/2022, O.S.No.120/2020
BETWEEN:
K. KESAVA REDDY & Others ...**Petitioners/ Plaintiffs**
AND
M. VENKATESWARA VARMA (Died) & others ...**Respondents/ Defendants**
NOTICE TO THE RESPONDENTS NO.3 to 6
RESPONDENTS NO. 3 to 6. Hg.24-10-2024.
R.3) Parvathi W/o late M. Venkateswara Varma.
R.4) M. BALAJI VARMA S/o late M. Uma Maheswara Varma.
R.5) M. THARANGINI VARMA D/o late M. Uma Maheswara Varma.
R.6) Susmitha Varma D/o late M. Uma Maheswara Varma, No.3 to 6 are residing at 19-3-2/1187, Srinivasa puram, Near Harinatha Reddy Junior College, Old Renigunta Road, Tirupathi, and Chittoor District.
Sir,
Please take notice that the above case in I.A.No.3115/2022 in O.S.No.120/2020 is posted for your appearance on.24-10-2024. If you have got any objection you may appear before this court at 10-30A.M. On either in person or through an advocate and file your objection. If you fail to do so, the matter will be decided exparte.
V.M. NARENDRA KUMAR, B.A., B.L.,
V.M.N. KUMAR, B.COM., LLB.,
G. GURUNATH, LLB.,
Puttur.

IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE, (JUNOR DIVISION) CUM, JFCM PUTTUR
I.A.No. 3114/2022, O.S.No.120/2020
BETWEEN
K. KESAVA REDDY & Others ...**Petitioners/ Plaintiffs**
AND:
M. VENKATESWARA VARMA (Died) & others ...**Respondents/ Defendants**
NOTICE TO THE RESPONDENTS NO.3 to 6.
RESPONDENTS NO. 3 to 6. Hg.24-10-2024.
R.3) Parvathi W/o late M. Venkateswara Varma.
R.4) M. BALAJI VARMA S/o late M. Uma Maheswara Varma.
R.5) M. THARANGINI VARMA D/o late M. Uma Maheswara Varma.
R.6) Susmitha Varma D/o late M. Uma Maheswara Varma, No.3 to 6 are residing at 19-3-2/1187, Srinivasa puram, Near Harinatha Reddy Junior College, Old Renigunta Road, Tirupathi, and Chittoor District.
Sir,
Please take notice that the above case in I.A.No.3114/2022 in O.S.No.120/2020 is posted for your appearance on.24-10-2024. If you have got any objection you may appear before this court at 10-30A.M. On either in person or through an advocate and file your objection. If you fail to do so, the matter will be decided exparte.
V.M. NARENDRA KUMAR, B.A., B.L.,
V.M.N. KUMAR, B.COM., LLB.,
G. GURUNATH, LLB.,
Puttur.

IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE, (JUNOR DIVISION) CUM, JFCM PUTTUR
I.A.No.3116/2022, O.S.NO. 120/2020
BETWEEN
K. KESAVA REDDY & Others ....**Petitioners/ Plaintiffs**
AND
M. VENKATESWARA VARMA (Died) & others ...**Respondents/ Defendants**
NOTICE TO THE RESPONDENTS NO.3 to 6.
RESPONDENTS NO. 3 to 6. Hg-24-10-2024.
R.3) Parvathi W/o late M. Venkateswara Varma,
R.4) M. BALAJI VARMA S/o late M. Uma Maheswara Varma.
R.5) M. THARANGINI VARMA D/o late M. Uma Maheswara Varma.
R.6) Susmitha Varma D/o late M. Uma Maheswara Varma, No.3 to 6 are residing at 19-3-2/1187, Srinivasa puram, Near Harinatha Reddy Junior College, Old Renigunta Road, Tirupathi, and Chittoor District.
Sir,
Please take notice that the above case in I.A.No.3116/2022 in O.S.No.120/2020 is posted for your appearance on.24-10-2024. If you have got any objection you may appear before this court at 10-30A.M. On either in person or through an advocate and file your objection. If you fail to do so, the matter will be decided exparte.
V.M. NARENDRA KUMAR, B.A., B.L.,
V.M.N. KUMAR, B.COM., LLB.,
G. GURUNATH, LLB.,
Puttur.